
మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నేడు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

## కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**వెల్దండ,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చెన్నారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి, కొత్తపల్లి లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నేడు మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక వినూత్నమైన పథకాలను తీసుకొచ్చి పకడ్బందీగా అమలు పరాలని అన్నారు. సమా



వేశంలో రైతు సమన్వయ కన్వీనర్ భాస్కర్‌రావు, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నజంగం యాదవ్, సర్పంచ్ దార్లకుమార్, శ్రీనివాస్ యాదవ్, హాలీ, ఉపసర్పంచ్ రాజునాయక్, రమేష్‌గౌడ్, నరసింహ ముదిరాజ్, జంగిలి యాదగిరి, గజిని శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ సీతారామారావు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయనవెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు ఉన్నారు.



మోడ్రన్ హైస్కూల్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

# పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 8 ప్రభాత వార్త:** శనివారం ఉదయం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు నారాయణపేట జిల్లాలోని నూతన రూరల్ పోలీస్ స్టేషన్, ధన్వాడ పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగాఎస్పీ పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను నాణ్యత తో కట్టాలని, పనులు వేగవంతం చేయాలని ఎండా కాలం ఉన్నందున పోలీస్ స్టేషన్ బేస్మెంట్ పిల్లర్లకు నీటిని బాగా పట్టాలని అక్కడ ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సూచించారు.



# కిక్ తగ్గి..దవాఖాన పాలు!

## - మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కల్తీ కల్లుకలం రేపింది. కల్తీకల్లుకు అలవాడు పడిన కొందరు వింత ప్రవర్తనతో కుటుంబ సభ్యు లను ఆందోళనకు గురి చేస్తుండడంతో మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు అడ్మిట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ పట్టణంలోని మోతీనగర్, బొక్కలోనిపల్లి తదితర ప్రాంతాలకు చెందిన పలువురు స్థానికంగా నిత్యం కల్లు తాగడం అలవాటుగా ఉన్నది. అయితే చెట్ల నుంచి ఆశించిన స్థాయిలో కల్లు రాకపోవడంతో వ్యాపారులు డైజోఫాం, క్లోరోఫాం లాంటి మత్తు పదార్థాలు కలిపి కల్లు తయారుచేస్తుంటారు. దీంతో కల్తీ కల్లుకు బానిసై ఏరోజైనా మత్తులేని కల్లు లేని తాగితే నిద్రరాక ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం ఉదయం వరకు పది మందికి వరకు అస్వస్థకు గురై మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో అడ్మిట్ అయిన పరిస్థితి నెలకొన్నది. ఇందులో ఆరుగురు కోలుకొని డిశ్చార్జి కాగా మరి కొందరు చికిత్స పొందుతున్నారని వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, దవాఖాన సూపరింటెండెంట్ రాంకిషన్ తెలిపారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కల్తీ కల్లు వ్యవహారంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.



దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితురాలు

# కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగిన వ్యక్తి

## ●లొకేషన్ ఆధారంగా గుర్తించి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్8 ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలోని బాహర్‌పేట కాలనీకి చెందిన బొడంకేరి అంజప్ప తండ్రి హనుమంతు (36) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి చనిపోతున్నానని ఇంటికి ఫోన్ కాల్ చేసి చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే నారాయణపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సిఐ రవిబాబు, ఎస్సై సురేష్‌లకు తెలపడంతో వెంటనే అప్రమత్తమైన నారాయణపేట పోలీసులు, కానిస్టేబుళ్లు శివ, రాము, ఆంజనే యులులను పంపించి సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా అతని గుర్తించారు. కొండారెడ్డిపల్లి చెరువు శివారులోని వెనుక భాగంలో గల చెట్ల కింద పురుగుల మందు తాగుతుండగా అతని గుర్తించి పట్టుకుని నారాయణపేట ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ అతనికి చికిత్స చేసి ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. పోలీసులు అతన్ని త్వరగా గుర్తించి పట్టుకుని ఆసుపత్రిలో చేర్పించినందుకు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



పురుగుల మందు తాగిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన పోలీసులు

# వాటర్ ట్యాంక్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిరవీందర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో నీటి ఇబ్బందులు తీర్చేందుకు శనివారం వాటర్ ట్యాంక్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుక్క మహేశ్,చైతన్య చౌహాన్, ఏఎంసీ డైరెక్టర్ పోల వినోద్, నాయకులు బీకేఆర్, రవీందర్,బుక్క చెన్నయ్య, బుక్క లక్ష్మయ్య, సందీప్‌గౌడ్,శివ,మల్లేశ్, చంద్రమౌళి పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పరిధిలో సత్యంకాలనీలో అనారోగ్యంతో ప్రభాకరాచారి(60) మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మిరవీందర్ స్థానిక నాయకులతో కలిసి నగదుఅందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇఫ్తేకార్, అజార్, శ్రీకాంత్,జాకీర్,అనసూయ పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు నొక్కి పాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## ●సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. బాలనర్సింహ

**తెల్కపల్లి,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతు నొక్కి పబ్బం గడుపుకుంటూ నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతూ కార్పోరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ ప్రధానమంత్రి నరెంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్యశంకర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబించే విధానాల ద్వారా సామాన్య ప్రజలకు కనీసం ప్రశ్నించే హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రాహుల్‌గాంధి లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారని వారన్నారు. ఖంబిజెపి హటావో దేశికి బచావోగ్గ ఇంటింటికి సిపిఐ పేరుతో ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించనున్న సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ పాదయాత్ర ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.కేశవులుగౌడ్, మండల కార్యదర్శి రవిందర్, సీనియర్ నాయకులు టి.నర్సింహా,బాలమురళీకృష్ణ, శివశంకర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగాన్ని బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- ◆నడిపే దమ్ములేక నష్టాల సాకుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగానికి దారాదత్తం చేస్తున్న ప్రధాని మోడీ
- ◆మహారాష్ట్ర రైతు సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న చక్కెర పరిశ్రమలు
- ◆రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- ◆208 మంది రైతులకు రూ. 2.30కోట్ల విలువైన సహకార రుణాలు పంపిణీ

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్8 ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రభుత్వ రంగ సంస్థలను నడిపే దమ్ములేక నష్టాల పేరుతో ప్రైవేట్ రంగానికి దారదత్తం చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహకార సంఘాల ద్వారా 208మంది రైతులకు రూ.2.30కోట్ల విలువైన సహకార రుణాలను మంత్రి నిరంజన్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని రైతుల సారథ్యంలో కొనసాగుతున్న సహకార సంఘాల చక్కెర పరిశ్రమలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో అన్నింటి కన్నా శక్తివంతమైనది సహకార రంగమేనని పాలమూరులో వేరుశనగ, కంది, పప్పు శనగ పరిశ్రమల ఏర్పాటుకు విస్తృతంగాఅవకాశాలు ఉన్నాయని వినూత్న ఆలోచనలతో సహకార సంఘాల ఆదాయం పెంచుకోవాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వరి కొపుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ వ్యాపారం పై సహకార సంఘాలు దృష్టి పెట్టాలని అన్నారు. రైతుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అమూల్ పాల ఉత్పత్తులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మహారాష్ట్రలో రైతుల ఆధ్వర్యంలో నిర్వమిస్తున్న ఒక్కో చక్కెర పరిశ్రమ రూ.300కోట్ల నుండి రూ.15వందల కోట్ల వరకు విలువ చేస్తుందని అన్నారు. దేశంలో పరిశ్రమల విలువనుపెంచి అధిక మొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకొని నష్టాల పేరుతో వ్యాపారులు బ్యాంకులకు టోకరా వేసి సామాన్య ప్రజలకు నష్టం చేస్తున్నారని తెలంగాణ లో రైతుల భాగస్వామ్యంతో సహకార సంఘాల ద్వారా ఆహార శుద్ది పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకటరావు, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మయ్య, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకారం సఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, వైస్ చైర్మెన్ రాజు, జిల్లాలోని పలు సంఘాల చైర్మెన్లు, కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సహకార సంఘం ద్వారా ట్రాక్టర్‌ను అందజేస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మహిళలకు సహకార రుణాలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# ఆత్మీయతా, మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## - అందరూ సోదరభావంతో మెలగాలి : ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయతా,మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌గా నిలుస్తుందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో వీరన్నపేట హెచ్ఎస్ ఫంక్షన్‌హాల్, ఎంఐఎం ఆధ్వర్యంలో,పాతతోట కౌన్సిలర్ చిన్న ఆధ్వర్యంలో బోయపల్లి బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమతసారం ఒక్కటేనని, మనుషులం తా సోదర భావంతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు కు వెళ్లిన మంత్రితో ఫోటోలు దిగేందుకు స్థానికు లు చిన్నారులు ఉత్సాహం చూయించారు. ఎమ్మెల్సీ మీర్జా రెహమత్ బేగ్ ఖాద్రి, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్,ఎంఐఎంజిల్లా అధ్యక్షుడు హాదీ,బీఆర్ఎస్ పార్టీపట్టణ అధ్యక్షుడుశివరాజ్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను వెంటనే అమలు చేయాలి

## ●సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు ●మోడీ గో బ్యాక్ అంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**కల్వకుర్తి,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ మోడీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పది నిర్దిష్టమైన హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా కేవలం ఎన్నికల పర్యటనకు వచ్చినట్లు మోడి వచ్చి వెళ్తున్నారని దీనిమూలంగా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోగా తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయంహనుమకొండలో రైల్వేకోచ్ ఫ్యాక్టర తదితర హామీలను ఇచ్చి వాటిని నిలబెట్టుకోలేదని అన్నారు. బొగ్గు గనుల సింగరేణి సంస్థకు టెండర్ ఇవ్వకుండా సింగరేణిని ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్, ఎల్ఐసి, రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులు లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలన్ని అమ్మేశారని ఆయన ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి వ్యక్తి ఖాతాలో 15 లక్షల రూపాయలు, రైతు ఆదాయం రెండింతలు చేస్తామని ఎన్నోహామీలు ఇచ్చిన నరెంద్రమోడీ ఇచ్చిన ఏఒక్క హామీని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. మరొకవైపు రవాణా రంగంపై 1824 వేల కోట్ల రూపాయలు టోల్ ట్యాక్స్ పేరుతో టాక్సీలు విధించి రవాణా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. కేవలం ఆదాని, అంబానీలకు దేశ సంపద దోచిపెడుతున్నారని ఇదేమని అడిగితే జైళ్లలో పెడుతున్నారని మాట్లాడే స్వేచ్ఛ కూడా హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, కె. గీత, నాయకులు పొదిల రామయ్య, అంతటి కాశన్న, ఎ. యాదయ్య, శివశంక్, లక్ష్మి ప్రియ, నరసింహ, సుధాకర్, ఆంజనేయులు, రాజు, రామ్‌చంద్రి, తిరుపతయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు

# పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలి

## ●వనపర్తిలో ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ఆనందంగా జరుపుకోవాలని మత సామరస్యానికి రంజాన్ మాసం ప్రత్యేకమని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. నెలరోజుల పాటు రంజాన్ పండుగను జరుపుకోవడం చాలా శ్రమతో కూడుకున్న భక్తి అని ఆయన కొనియాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అన్ని మజీద్ లల్లో నెల రోజుల పాటు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని తయాబా మజీద్, నూరి మజీద్, ముస్తఫా మజీద్‌లో ఇఫ్తార్ విందు ఇచ్చాడు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సయ్యద్ హాజీర్, ముచద్, అహ్మద్ జియా తదితరులు ఉన్నారు.



మేఘారెడ్డి తరుపున ఇఫ్తార్ విందులో చిన్నారులకు హాలీమ్ అందజేస్తున్న సంఘం నాయకులు

# హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న జిఎంఆర్

**మూసాపేట,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని నందిపేట్ గ్రామంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మదుసూదన్‌రెడ్డి శనివారం హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని అలాగే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ రూ. 5 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.గడప గడపకు తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించామని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దోచుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ, ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండా ప్రశాంత్‌రెడ్డి, టిపిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి సాదిక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, రాఘవేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్,మూసాపేట మండలఅధ్యక్షులు కందూర్‌నాగిరెడ్డి, మూసాపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి,గ్రామ అధ్యక్షులు రావుల రాంరెడ్డి,రావుల శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రైతు ప్రభుత్వం

- ▸▸ దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది
- ▸▸ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్8 ప్రభాతవార్త:** సీఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో రైతు పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు ప్రారంభిస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.శనివారం సాయంత్రం నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతన్నల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమమని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ రవిందర్‌రావు మాట్లాడుతూ వనపర్తి జిల్లా మంత్రి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెడికల్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నర్సింగ్ కళాశాల విస్తరణతో పాటు సాగునీటి వసతి కల్పించి రైతులకు వ్యవసాయాన్ని పండగ చేశామన్నారు. రాష్ట్రంలో రైతులు సంబరపడిపోతున్నారు.రాష్ట్రంలో వనపర్తి అభివృద్ధిని అగ్రగామిగా నిలిపారన్నారు. తెలంగాణలో రైతు సుభిక్షంగా ఉన్నారని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి. లక్ష్మయ్య, మార్కెట్ చైర్మన్ రమేష్‌గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నాయకులు వెంకట్‌రావు, కురుమూర్తి, విజయకుమార్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

## ●ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**లింగాల,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో కనుమరుగై పోయిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో హ్యాట్రిక్ విజ యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగులయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

# మానవత్వానికి మరో ప్రతిరూపం

## విధి నిర్వహణలో అశోక ధర్మచక్రం మల్దకల్ పోలీసులు

**మల్దకల్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చర్లగార్లపాడు గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని చంద్రకళ మల్దకల్ కేంద్రంలో పరీక్ష కేంద్రంలో శనివారం పదవ తరగతి గణితం పరీక్ష రాస్తుండగా ఒక్కసారిగా కళ్లు తిరిగి పడిపోయింది. పరీక్ష కేంద్రంలో ఉన్న ఎఎన్ఎం, సిబ్బంది విద్యార్థినికి బిపి డౌన్ అయి విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైనట్లు గుర్తించడంతో అక్కడే విధుల్లో ఉన్న మల్దకల్ ఎస్సై ఆర్.శేఖర్ తమ సిబ్బందితో వెంటనే విద్యార్థిని తమ పోలీస్ వాహనంలో ఎక్కించుకుని విద్యార్థిని తమ పోలీస్ వాహనంలో ఎక్కించుకుని మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స చేయించి విద్యార్థిని ఆరోగ్యం కుదుటపడిన తరువాత మరల పరీక్షా కేంద్రానికి తీసుకువచ్చి నిర్ణీత సమయంలో పరీక్ష రాసేలా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విధి నిర్వహణ తో పాటు ఆపదలో ఉన్న విద్యార్థిని పట్ల మానవత్వం చూపి తమ వాహనంలో ఆసుపత్రికి చేర్చి మరల విద్యార్థిని పరీక్షలు హాజరయ్యేలా చేసిన మల్దకల్ పోలీసుల సేవా దృక్పద పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఆపదలో ఉన్న విద్యార్థిని పట్ల వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకున్న మల్దకల్ ఎస్సై శేఖర్ చర్యలు తీసుకున్న మల్దకల్ ఎస్సై శేఖర్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ సృజన అభినందించారు.



అస్వస్థతకు గురైన పదవ తరగతి విద్యార్థినిని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

# దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. శనివారం సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయాక కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 10 నిర్దిష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా కేవలం ఎన్నికల పర్యటనకు వచ్చినట్లు ప్రధానమంత్రి వచ్చి వెళ్తున్నారని, దీని మూలంగా ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకపోగా తెలంగాణ కు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, హనుమకొండలో రైల్వేకొచ్, ఫ్యాక్టరీ తదితర హామీలను ఇచ్చి వాటిని నిలబెట్టుకోలేదని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, బొగ్గుగనులు, సింగరేణి సంస్థకు టెండర్ ఇవ్వకుండా సింగరేణిని ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా విద్యుత్, ఎల్ఐసీ, రైల్వే, విమానాశ్రయాలు, ఓడ రేవులో లాభాలు ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ అమ్మేశారని ఆయన మండిపడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి వ్యక్తి ఖాతాలో రూ.15లక్షలు, రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన నరేంద్రమోదీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. సామాన్యుడు వాడే వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై తీవ్రమైన భారాన్ని మోపారని ఆయన అన్నారు. మరోకవైపు రవాణా రంగంపై రూ.18.24వేల కోట్లు, టోల్ ట్యాక్స్ పేరుతో ట్యాక్స్‌లు విధించి రవాణా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని ఆయన అన్నారు. కేవలం ఆధాని, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని ఇదేమని అడుగుతే జైల్లో పెడుతున్నారని, మాట్లాడే స్వేచ్ఛ కూడా హరించి వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.కురుమయ్య, సాయిలీల, తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**వీపనగండ్ల,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కల్వరాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజలకు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమైన ప్రజయోజనాలు లబ్ది పొందేట్టుగా తెలుగుదేశం పార్టీ పేద, మధ్యతరగతి పార్టీగా అవతరించిందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిందని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మంది ఎమ్మెల్యేలు మారిన వారు కొల్లాపూర్ నియోజకవర్గానికి చేసింది శూన్యమని ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని, రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం చివరి గింజ పండే వరకు వ్యవసాయ పొలాలకు నీరు అందిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం బీమా కాల్వలకు నీరు ఇవ్వడం లేదని అన్నారు. బీమా కాల్వను నమ్ముకొని పంటలు పండించిన రైతుల పొలాలు ఉండిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే భీమా కాల్వకు నీళ్ల వదిలి వ్యవసాయ పొలాలు ఎండిపోకుండా చూడాలని వారు కోరారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునమోహని శ్రీను. ఆటో రామచంద్రయ్య, హోటల్ వెంకటేష్, చక్రపాల్ రెడ్డి,లక్ష్మయ్య, బాల వెంకటయ్య, బిచ్చిరెడ్డి, సుధాకర్, ఈశ్వరయ్య, అజయ్ కుమార్ యాదవ్, బాలగౌడ్, విజయ్, చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌ను వీడి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నేతలు శ్రావణ్ కుమార్, సురేష్, మంజూర్, అంజి, శ్రీను, రమేష్, మహ్మద్‌లు ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగామంత్రి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రేవల్లి మండలం తల్పునూరు గ్రామానికి చెందిన 18 మంది యువకులు వివిధ పార్టీలను వీడి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్,నరసింహ, కృష్ణయ్య. మాదుగుల్ల శేఖర్ రెడ్డి, యానమోని కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలు



నీళ్లు లేక ఎండిపోయిన వరిపంట

**వీపనగండ్ల,ఏప్రిల్ 08 ప్రభాత వార్త:** మండల కేంద్రానికి వచ్చే భీమా కాల్వ నీటి సరఫరా నిలిపివేయడంతో ఆలస్యంగా వరి నాటిన రైతుల పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులకు ఎన్నో విధాలుగా సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట పండించే వరకు భీమా కాల్వకు నీళ్లు వదలాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పంట పొలాలకు బావుల నుండి నీరు అందడం లేదు,బీమా కాల్వకు నీరు వదిలితే మాకు ఎంతో ఉపయోకరంగా ఉంటుందని రైతులు తెలిపారు.

## పెన్షనర్స్‌ల సమస్యలు పరిష్కరించాలి



పెన్షనర్స్ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు గోపాలం

**మక్తల్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** ప్రతినెల రెండవ శనివారం మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి. గోపాలం అధ్యక్షతన జరిగే సమావేశం శనివారం శ్రీ సత్యసాయిబాబా మందిరంలో సమావేశం నిర్వహించి, అచల భారత పెన్షనర్స్ సంఘం, తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ సంఘం పిలుపు మేరకు పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని, నిరసన దీక్ష ఈనెల 10న సోమవారం ఉదయం 10 గం.లకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే నిరసన కార్యక్రమంలో మక్తల్ పెన్షనర్స్ అందరు పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే పెన్షనర్స్‌కు రావలసిన మూడు డిఆర్‌ఎలను మంజూరు చేయాలని, నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయాలని, పిఆర్‌సి బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని,పింఛన్ డబ్బులు ప్రతినెల 1వ తేదీన ఖాతాలో జమ చేయాలని, ఆదాయపన్ను నుంచి పింఛన్‌దారులకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్, గౌరవాధ్యక్షులు జి. నాగప్ప,బి.సంజన, ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్, కిష్టయ్యగౌడ్, సభ్యులు రమేష్‌రావు,తులసప్ప, గోవిందు, విద్యావతి, సుజాత, బసన్న, మల్లికార్జున్, సాయిరెడ్డి,కృష్ణయ్య,శ్రీనివాసులు,తిప్పారెడ్డి50మంది సభ్యులు పాల్గొన్నారు.

## మురుగుతో తప్పని తిప్పలు



జనావాసాల మధ్య మురుగునీరు

**మక్తల్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలోని 11వ వార్డు కురువ గేరిలో డ్రైనేజీ వ్యవస్థ మారడంతో జనావాసాల మధ్య మురు గునీరు నిల్వ ఉండి కాలనీ మొత్తం దుర్గంధం వెదజల్లుతోం దని స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో పందుల సంచారంతో పాటు ఈగలు, దోమలు వ్యాపించి చిన్న పిల్లలు తరచూ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అధికారులు తమ కాలనీ వైపు దృష్టి సారించి సమస్యలు పరిష్కరిం చాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్‌సిఆర్‌సి జాతీయ ఛైర్మన్‌కు సన్మానం



ఎన్‌సిఆర్‌సి జాతీయ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషన్ (ఎన్‌సిఆర్‌సి) జాతీయ ఛైర్మన్ నాగేశ్వర్‌రావును జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంకరి శివ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## అమ్మపల్లి, పెద్దమందడి గ్రామాల్లో మృతుల కుటుంబాలకు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

● సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించిన మేఘారెడ్డి

**పెద్దమందడి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమ్మపల్లి, పెద్దమందడి గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వారి కుటుంబాలకు ఎంపీపీ మేఘారెడ్డి చెరో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని టీ ఎమ్ ఆర్ యువజన సంఘం సభ్యుల చేత అందజేశారు. అమ్మపల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల మహేష్ 3సంవత్సరాల కుమారుడు నీటి సంపులో పడి మృతి చెందాడు. పెద్దమందడి గ్రామానికి చెందిన కొమ్ము ఈశ్వరయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందాడు. అమ్మపల్లి, పెద్దమందడి గ్రామాల్లోని టీ ఎమ్ ఆర్ యువజన సంఘం సభ్యులు ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ఒక్కో కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. మృతుల కటుంబాలను ఫోన్‌లో పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, ఉపసర్పంచ్ అంజి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, బాలు,గోపి, చందు, యాదగిరి, అంజి, బుచ్చన్న,చంద్రశేఖర్, మాసన్న,కురుమన్న,నాగరాజు, పెద్దమందడిలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నరేష్ కుమార్, టైలర్ రవి, దర్శన్, కురుమూర్తి, బ్రహ్మం,సాయిబాబ, దేవేందర్,కృష్ణ, ఉన్నారు.



అమ్మపల్లిలో ముచ్చర్ల మహేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేస్తున్న సర్పంచ్ రమేష్ యాదవ్, గ్రామస్థులు



పెద్దమందడిలో ఈశ్వరయ్య మృతదేహం దగ్గర నివాళి అర్పించి ఆర్థిక సహాయం చేస్తున్న టీఎమ్ఆర్ యువజన సంఘం సభ్యులు

## నేడు వనపర్తిలో బీసీల ఆత్మగౌరవ సభ..

● హాజరుకానున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ● పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన రాచాల

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అచలపక్ష నాయకులతో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గంలో ఆత్మగౌరవం అనేది బీసీలకు కరువైపోయిందని, అందుకోసమే వనపర్తిలో మన ఓట్లు మనమే వేసుకుందామని అణిచివేతలపై ధిక్కారం –అన్యాయంపై సమరం అనే నినాదంతో బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వస్తున్నారని, వనపర్తి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హాజరవుతారని, కావున పార్టీలకు అతీతంగా బీసీలు కదిలివచ్చిన విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖ జానపద కళాకారుడు జంగిరెడ్డి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, సింగర్ దాసరి లక్ష్మీ, ప్రముఖ డ్యాన్సర్ జానులిరి వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నారాయణ,నందిమల్ల అశోక్, నాగవరం మధు, అంజన్న యాదవ్,మహీందర్ నాయుడు, భానుప్రకాష్ పాల్గొన్నారు.



బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచాల యుగంధర్ గౌడ్

## ఎస్సీ, ఎస్టీ, బీసీల, మైనార్టీ హక్కులను కాపాడుతాం..!

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శనివారం ప్రజాసంఘాల కుల సంఘాల ఐక్యవేదిక తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసినట్లు అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, వివిధ కుల సంఘాల నాయకులు తెలిపారు. శనివారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల ఐక్యవేదిక అందుబాటులో ఉన్న వివిధ పార్టీ, కులసంఘాల ప్రజా సంఘాల నాయకులతో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసి వివిధ అంశాలపై చర్చించినట్లు వారు పేర్కొన్నారు. ఇందులో ప్రధాన అంశాలు 85%పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు కొందరి చేతిలో అణచబడుతున్నాయని వారిని కాపాడుతూ పెద్దఎత్తున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు, అగ్రవర్ణాల చేతిలో మోసపోవడం ఇంకెన్నాళ్లని అందుకోసం అందరిని కూడగట్టుకొని వారి బద్యతలు, హక్కులను కాపాడుకునే దిశగా అడుగులు వేస్తామని అన్నారు. ముందుముందు ఏ కుల సంఘానికి ఇబ్బందులు తలపెట్టినట్లు తమ దృష్టికి వచ్చిన తామంతా కలిసికట్టుగా పోరాడుతామని తెలిపారు. వచ్చే ఏ ఎన్నికలైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా నిలుస్తారో వారికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ దళిత సంఘం నాయకులు మెంటపల్లి రాములు, జిల్లా ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, జన జాతర కమిటీ ఛైర్మెన్ ఎమ్మార్పీఎస్ లక్ష్మయ్య, రాష్ట్ర గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు శివ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజనగరం రాజేష్, వైఎస్ఆర్ టీపీ జిల్లా ప్రధాన కారనయదర్శి వెంకటేశ్వర్లు, సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు జానంపేట రాములు, రమేఫ్ యాదవ్, ఎరుకలి సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఎరుకలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, రాష్ట్ర దళిత విలేకరుల సంఘం కార్యదర్శి నిఫూ హుస్సేన్, నగర నిజం విలేకరి బాలరాజు, తాడిపర్తి కురుమయ్య, కొమ్ము రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నాయకులు

## సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాకతో దేవాలయాలకు మహర్ధశ

**వెల్దండ,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాకతో దేవాలయాల అభివృద్ధికి మహర్ధశ చేకూరిందని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల మల్లయ్య గుండు తండాలో వెలిసిన కాళికామాత ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇంతకు ముందుకు హామీ ఇచ్చారు. హామీలో భాగంగా మొదటి విడత శనివారం రాఘవేందర్‌రెడ్డి అందజేసిన 50 వేల రూపాయలను వరప్రసాద్‌రెడ్డి ఆలయ నిర్వాహకులను అందించారు.ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి గ్రామాలలో ఇచ్చిన హామీల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఏ గ్రామానికి వెళ్లిన ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాటిస్తే మరువని నాయకుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కిమ్యానాయక్, తౌర్యనాయక్, ఎన్టీఆర్ గణపతి వెంకట్ నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఆలయ అభివృద్ధికి రూ. 50 వేలు అందజేస్తున్న దృశ్యం

## సీఎం సహాయనిధితో కార్పొరేట్ వైద్యం

**వెల్దండ,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధిఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండాకు చెందిన ఆర్. కంసాకు మంజూరైన 24 వేల రూపాయలు ఆర్. గోపాల్ రూ.15 వేలు, ఆర్.విజయ 17 వేల రూపాయల చెక్కులను, శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి చెక్కులను అందించారు. కార్యక్రమంలో దుబ్బతండా శ్రీనునాయక్, సాజ్యానాయక్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్డుపై అడ్డంగా ఉన్న లైను మార్చడం, స్థంభాలు పాతడం, 11కెవి లైన్ లాగడం, పాత్ ఎల్‌టీ లైన్ కు ఉన్న గృహ వ్యాపార పరిశ్రమల వైర్లను కొత్తగా లాగిన వైర్ కు కలపడం వంటి పనులు నేడు అంబేద్కర్ చౌరస్తా శ్వేతా నగర్ విద్యుత్ సరఫరాలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అంతరాయం ఉంటుందని, ఆయా ఏరియాలోని గృహ వ్యాపార పరిశ్రమలకు సంబందించిన వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.తులసి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంతంగా కొనసాగిన గణితం పరీక్ష

**ఇటిక్యాల,ఏప్రిల్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇటిక్యాల, కొండేరు, కోదండపురం, ఎర్రవల్లిలోని పదవ బెటాలియన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో శనివారం జరిగిన గణితం పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. నాలుగు పరీక్ష కేంద్రాలలో మొత్తం 648 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుండగా మొత్తం విద్యార్థులు హాజరైనట్లు అలాగే నాలుగు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ నరేష్ పరిశీలించినట్లు ఎంఈఓ రాజు తెలిపారు.

## క్లాస్‌మేట్ ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్ల పంపిణీ




విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** ఎంపిపియుస్ మేడిపూర్‌లో కొక్కల్లా శ్వేతారామ్ మోహన్ కూతురు సాయిపూజిత జన్మదినం సందర్భంగా 1,2 తరగతుల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో క్లాస్‌మెట్ వ్యవస్థాపకుడు శ్రీవాస రాఘవేందర్, కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీ బాదం రాఘవేందర్, శివ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మాచిపెద్ది అశోక్, ఉపాధ్యక్షులు కార్యదర్శి కిషన్, క్లాస్‌మెట్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిప్రభ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అండగా రిలే నిరాహార దీక్ష

### వైఎస్ఆర్ పార్టీ తరపున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన చీమర్ల అర్జున్‌రెడ్డి



రిలే నిరాహార దీక్ష చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి,ఏప్రిల్ 08 ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో హైదరాబాద్ చౌరస్తా నుండి మహబూబ్‌నగర్ చౌరస్తా మీదుగా బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి దీక్ష ప్రారంభించారు. ఈసందర్భంగా అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ బిశ్వాస్ కమిటి ప్రకారం వెంటనే 1.91 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేసి టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని కోరుతూ పేపర్లు బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసందర్భంగా పలు డిమాండ్లను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో కల్వకుర్తి యువజన విభాగ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ మండల వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు కమలుద్దిన్, టౌన్ మైనార్టీ అధ్యక్షుడు కుద్దుస్, సాయిలు, ఫిరోజ్, గోపాల్, శ్రీకాంత్, ఆంజనేయులు, మంగ, భారతి, పావని, యూసుఫ్, వాసు, రాకేష్, జగన్, దేవేందర్, రాజు పాల్గొన్నారు.

## వైభవంగా భద్రకాళీ దేవి వీరభద్రస్వామి కళ్యాణం

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** శ్రీ భద్రకాళీ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు అయిన శనివారం వైభవోపేతంగా శ్రీ భద్రకాళి దేవి వీరభద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగలా సాగింది. శనివారం తెల్లవారుజామున వీరభద్రస్వామి మహా అగ్నిగుండం మండుతున్న ఎర్రటి నిప్పులపై భక్తులు నడుచుకుంటూ వెళ్లి స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండ మహా కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తజనం భారీ సంఖ్యలో తరలివచ్చారు. శైవ మతస్తులు మండుతున్న ఎర్రటి నిప్పులపై నడవడం మహాద్భుతం. అగ్నిగుండం అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నాటి నుంచి నేటివరకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం జరుగుతూనే ఉంది.శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించడానికి భక్తజనం భారీగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తమ్మలి విజయ్ కుమార్ శర్మ,పూజారులు ఆచార్యపూర్ గ్రామ సర్పంచ్ రాముశర్మ, దిలీప్ శర్మ, భరత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



